



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, జూలై 24, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## బ్రిటన్, మాల్దీవుల పర్యటనకు ప్రధాని మోడీ



## వైద్య కళాశాలల్లో మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ



## విద్యార్థుల హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాడుతుంది :: కెటిఆర్



# 42 % ఖచ్చితంగా సాధిస్తాం



బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు..

వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు

పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా

దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి..

తెలంగాణ నేతలకు బిజెపి అన్యాయం చేస్తోంది

ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం..

ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ డిమాండ్

**ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీజేపీ నేతలకు దమ్మంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించాలి. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇకపై కూడా అమలు చేస్తామని ఒక ఇంటర్వ్యూలో చెప్పిన అమిత్ షాను బీజేపీ నుంచి సస్పెండ్ చేస్తారా?**

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

న్యూఢిల్లీ,జూలై23 :తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరపున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ,

(మిగతా 2వ పేజీలో)



# రాష్ట్రమంతా కుండపోత

**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ సమీపంలో పొంగి పొర్లుతున్న మున్నేరు వాగు**

హైదరాబాద్ సహా పలు జిల్లాలు అతలాకుతలం.. కరీంనగర్ జలమయం..

భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

నీట మునిగిన పర్ణశాలలోని సీతమ్మ నారచీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం

ఉమ్మడి వరంగల్ జిల్లా ఏజెన్సీలో ఉప్పొంగిన వాగులు, వంకలు

ఈతకు వెళ్లిన బాలుడు, చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతు ..

ఉత్తర తెలంగాణకు భారీ వర్షసూచన .. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

# పట్టువీడని ప్రతిపక్షాలు


**పార్లమెంట్ ఉభయ సభల్లో కొనసాగిన ఆందోళనలు, నిరసనలు**

ప్లకార్డులు ప్రదర్శించే వారిపై చర్యలుంటాయని స్పీకర్ హెచ్చరిక

వీధుల్లో చేయాల్సిన ప్రదర్శనలు సభలో చేస్తున్నారని మండిపాటు

అయినా వెనక్కి తగ్గని ప్రతిపక్ష ఎంపీలు

లోక్‌సభ, రాజ్యసభ గురువారానికి వాయిదా





# ఉచిత ప్రయాణంతో రూ.6వేల కోట్ల ఆదా

మహాలక్ష్మి సంబురాల్లో డిప్యూటీ సీఎం భట్టి

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్షమని స్పష్టీకరణ

మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తామని ప్రకటన

మహాలక్ష్మితో ఆర్‌టిసి లాభాలబాట పట్టిందని వ్యాఖ్య

ఎంజిబిఎస్‌లో ఘనంగా 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాల వేడుక

పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి

గోషామహల్: రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మ హిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి, రూ. 6680 కోట్లు ఆదా చేసుకు న్నారని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎంజీబీఎస్‌లో నిర్వహించిన కా ర్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి, రవా ణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో

(మిగతా 2వ పేజీలో)

# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే

413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్

సర్వేపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్,జూలై23 : దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని

(మిగతా 2వ పేజీలో)

# పసిప్రాయంలోనే కమ్యూనిస్టు భావాలు... 14 ఏళ్లకే ఎత్తుకున్న ఎర్ర జెండా!

- గులాం రసూల్ దేశిడి నరేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వేసిన ముందడుగు.!
- పార్టీ పదవులు ఉన్నా లేకున్నా ప్రజా ప్రతినిధిగా అవకాశాలు రాకున్నా 46 ఏళ్లుగా మోస్తున్న కంకి కొడవలి జెండా.!

**భీమనపల్లి గాలయ్య అలియాస్ ఎమ్మెల్యే గాలయ్యతో వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి ఇంటర్వ్యూ**




**మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఎన్నో ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి మీరు సిపిఐ పార్టీని వదిలి వేరే పార్టీలో చేరాలని ఆలోచన రాలేదా!**

మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్, బి.ఎస్.పి, సిపిఎం, సిపిఐ, పార్టీల గత ఉప ఎన్నికల్లో ఎంతోమంది పార్టీలు మారారు, ఈ పార్టీకి అవకాశం లేదని ఆ పార్టీలోకి, పదవుల కోసం, ప్రజాప్రతినిధులుగా అవకాశాలకు ఎందరో పార్టీలు మారారు కానీ, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాడు బలంగా ఉన్న నేడు బలహీనంగా నేను పార్టీ మారలేదు, 14 ఏళ్ల నాడు భుజాన ఎత్తుకున్న ఎర్రజెండా ని కంకి కొడవలి గుర్తును 46 సంవత్సరాలుగా నికాసన కామ్రేడ్ గా నిలబడ్డాను

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ (సిద్దేని గూడెం ) గ్రామానికి చెందిన భీమనపల్లి గాలయ్య 14 సంవత్సరాల వయసులో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై గులాం రసూల్, దేశిడి నరేందర్ రెడ్డి కోతులపురం లింగయ్యని ఆదర్శంగా తీసుకొని వారి నాయకత్వంలో కంకి కొడవలి గుర్తు ఎర్రజెండా భుజాన ఎత్తుకొని నాటి నుంచి నేటి వరకు 46 సంవత్సరాలుగా ఎర్ర జెండాని భుజాన వేసుకొని తిరుగుతున్న భీమనపల్లి గాలయ్య

**భీమనపల్లి గాలయ్య ఎమ్మెల్యే గాలయ్య గా ఎలా మారాడు**

1992 ఉజ్జీని నారాయణరావు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు వారి అంబాసిడర్ కారులో తిరుగుతున్నప్పుడు, నేను తెల్ల అంగి తెల్ల పంచ కట్టుకొని తిరగడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నన్ను ఎమ్మెల్యే గాలయ్య అని పిలిచేవారు నాటి నుంచి నేను భీమనపల్లి గాలయ్యని



ఎమ్మెల్యే గాలయ్య మారాను తన పేరు పూర్తిగా ఎమ్మెల్యే గాలయ్య గా మారింది నేటికీ ఎమ్మెల్యే గాలయ్య అంటేనే నన్ను గుర్తుపడతారు

**ఒక కమ్యూనిస్టుగా మీరు సాధించింది ఏమిటి.. మీరు చేసిన పోరాటాలు చెప్పండి**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరల పై భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ధర్నా, రాస్తారోకో, భారత్ బంద్ లాంటి అనేక కార్యక్రమాలలో, భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, నల్లమల్ల గిరిప్రసాద్ మా పార్టీ నాయకుల జయంతిలకు, వర్ధంతులకు ఎర్రజెండాని భుజాన వేసుకొని ముందు నడిచే నికాసేన కార్యకర్తగా ప్రతి కార్యక్రమంలో నేను ముందు ఉండేవాడిని, మా పార్టీ మిత్రపక్షం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎన్నికల్లో అయినా ఏ పార్టీకి మద్దతు ఇచ్చిన ఎవరికి సపోర్ట్ చేసిన వారి గెలుపులో కృషి చేసే వాడినని తెలిపారు

**మీ 46 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో మీ పార్టీ పదవులు చేపట్టారు ప్రజా ప్రతినిధిగా గెలుపొందారు**

ముహమ్మదాబాద్ (సిద్ధోని గూడెం) సిపిఐ కార్యదర్శిగా 15 ఏళ్లు బాధ్యతలు చేపట్టాను, సిపిఐ అనుబంధ సంస్థ రైతు సంఘం అధ్యక్షుడిగా 6 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించాను, మహ్మదాబాద్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గా గెలిచి నా ఊరి అభివృద్ధికి కృషి చేశాను, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ పిలుపుతో రైతు సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు,

**కమ్యూనిస్టు అంటేనే పోరాటాలు మీరు ఒక కమ్యూనిస్టుగా చేసిన పోరాటాలు ఏమిటి**

సురవరం సుధాకర్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నక్కలగండి కి కి నీరు అందించి మునుగోడు నియోజకవర్గ



సస్యశ్యామలం కావాలని నక్కల గండి ప్రాజెక్టు కోసం అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టారు ఆ క్రమంలో జరిగిన అనేక అపోరాటాల్లో నేను పాల్గొన్నాను, కామ్రేడ్ గులాం రసూల్ నాయకత్వంలో రాచకొండ ఫీల్ ఫైరింగ్ రేంజ్ కు వ్యతిరేకంగా అనేక జరిగిన అనేక కార్యక్రమాల్లో ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ నీ నిలిపిన ఘనతలో నా పాత్ర కూడా ఉంది

**మునుగోడు నియోజకవర్గం లో సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు ఏమైనా సేవ చేశారా**

భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాడు ప్రభుత్వం 30 వేల రూపాయలతో నీటి బావులు నిర్మించాలని నిర్ణయంతో తాను ముందుండి అనేక గ్రామాలలో నీటి బావుల నిర్మాణంలో కూడా తన పాత్ర ఎంతో ఉంది, నాడు కరెంటు స్తంభాలు గ్రామాల్లో , భావి ల దగ్గర సరిగ్గా లేని ప్రాంతాల్లో కరెంటు స్తంభాలని సాంక్షన్ చేపించి అనేక గ్రామాలకు బావుల కాడ కూడా అందించాను గ్రామంలో అనారోగ్యానికి గురైన కార్యకర్తలకు ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ లో మా నాయకుల పైరవీలతో వైద్యం అందించాను, రేషన్ కార్డులు లేనివారికి ఇప్పించడం. ఇండ్లు లేనివారికి ఇండ్లు మంజూరు చేయించడం లాంటి పనులు చేశాను

# 42% ఖచ్చితంగా సాధిస్తాం



మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ– ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ– ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ– అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటు–న్నారు.. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రలు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి.. తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.



## బెల్లం టీ తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

### బెల్లం టి తాగితే శరీరంలోని క్యాలరీలు తగ్గుతాయి... ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మన చుట్టూ చాలా మంది టీ ప్రియులు కనిపిస్తారు. చాలామందికి గంటకొకసారి టీ తాగకపోతే వారికి రోజు గడవదు. టీ లేకుంటే వారికి రోజులో ఏ పని సాగదు. ఇలా రోజుకు ఎన్నోసార్లు టీ తాగుతూ ఉంటారు. అయితే, చక్కెర టీ తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరం. ఇది క్రమంగా, ఊబకాయం, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలా ఎక్కువ సార్లు టీ తాగడం వల్ల అందులో ఉన్న చెక్కర శాతం క్యాలరీలను మన శరీరంలోకి వెళ్ళేలా చేస్తాయి. మన శరీరంలో కేలరీలు అధికంగా ఉండటం వల్ల శరీర బరువు గణనీయంగా పెరుగుతారు. అధిక బరువు పెరగటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే టీ లో చెక్కర కు బదులుగా బెల్లం వాడటం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, బెల్లం టీ రుచికరమైనది మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బెల్లం టీ తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతారు. అలా అయితే, బెల్లం టీ తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం

1, బెల్లం టీ తాగితే శరీరంలోని క్యాలరీలు తగ్గుతాయి. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. 2, బెల్లంలోని విటమిన్లు, ఖనిజాలు అన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి . బెల్లం టీ తాగడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. దీని వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందు విజయవంతం

మిర్యాలగూడ ,జూలై 23:-( వార్త మిర్రర్) ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఫ్ఎస్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ఉన్న విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది.అనంతరం విద్యార్థి సంఘ నాయకులు సైదా నాయక్ ,కాశి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగానికి మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ప్రభుత్వం లో విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శలు చేస్తూ ఇది దద్దమ్మ ప్రభుత్వమని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తర్వాత విద్యారంగాన్ని తుంగలో తొక్కినట్టు సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్న ఈ ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వం అనాలా అని అన్నారు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లు సుమారు 70 కోట్ల గిరిజన హాస్టల్ ల ష్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అన్నారు రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుపుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురుకులాలు సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థ చిన్న భిన్నం అవుతుందన్నారు కావున తక్షణమే ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ పెద్దలకు కమిషన్ల మీద ఉన్న సోయి ప్రభుత్వ విద్యను బలోపేతం




చేయడంపై లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బలోపేతం చేయకుంటే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ మెస్ చార్జీలను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఫ్ఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విష్ణు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు వదుద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ ప్రసన్న ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మనీ అనిల్ రఘు అఖిల్ బన్నీ సమీర్ కిరణ్ కళ్యాణ్ సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## వామపక్ష విద్యార్థి సంఘాల ప్రతినిధుల అరెస్ట్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై బుధ వారం చేపట్టిన బంద్ సందర్భంగా శేర్లింగంపల్లిలో వివిధ పాఠశాలలు కళాశాలలు బంద్ ల అనంతరం సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి టీ.నితీష్ జే.ధర్మ తేజ విద్యార్థి సంఘ నాయకులను నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

# మహాలక్ష్మి పథకం వల్ల నియోజకవర్గంలో మహిళలకు 1.5 కోట్ల లాభం చేకూరింది

మిర్యాలగూడ , జూలై 23:-( వార్త మిర్రర్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని మహిళలకు రూ. 1.5కోట్లు లాభం చేకూరిందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం రాష్ట్రంలో 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా సంబరాలను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలపై ఉన్న గౌరవ మర్యాదలతో మహాలక్ష్మి తదితర పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. మహాలక్ష్మి పథకంతో పేద మధ్య తరగతి మహిళలు లబ్ధి పొందారన్నారు. పథకం వల్ల తమకు మేలు జరిగిందని మహిళా ప్రయాణికులు సౌజన్య, లక్ష్మి, దుర్గా, విద్యార్థిని మహాలక్ష్మిలు పేర్కొన్నారు. మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఘనంగా సన్మానించారు. ఐదు గ్రామాలకు నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్థానిక బస్ డిపోలో మిర్యాలగూడ నుండి సూర్యాపేట వయా బొమ్మకల్, కేశవపురం, దిలావర్ పూర్ గ్రామాలకు నూతన బస్సులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ జండా ఊపి పంపారు. బస్సుల సాధనలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కృషి, పాత్ర ఉందన్నారు. బస్సులను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలన్నారు. మిర్యాలగూడ డిపోలో అన్ని కొత్త బస్సులే ఉన్నాయని, అది కూడా నూతన ప్రభుత్వం వల్లనే అని డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి డి. స్కై ల్యాబ్ నాయక్, పట్టణ




కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, నాగునాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బసవయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎండి. జాని క్రికెటర్, నాయకులు పాతూరి శరత్,డిపో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, ఎస్టిఐ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపు వేడుకలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హపీజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించేఅమ్మవారి పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా, కన్నుల పండుగలా నిర్వహించడం జరిగింది. .ఈ కార్యక్రమాన్ని అశేషమైన భక్తజనంతో పాటు అభిమానులు,నాయకులు, ప్రముఖుల మధ్య ఎంతో కోలాహలంగా జయప్రదంగా నిర్వహించుకోవడం జరిగింది అని గౌతమ్ తెలియ జేస్తూ ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ప్రత్యేకంగా పాల్గొన్న పోట్టెలు,నృత్య కళాకారులు,భక్తులు స్థానిక ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన పి ఎ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి,సినీ నటుడు మంచు మనోజ్ ,కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ , రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పల పాటి శ్రీకాంత్, సంఘసేవకులు, మిర్యాల రాఘవరావు తదితర ప్రముఖులకు ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ ఆశీస్సులు,స్నేహం ,ప్రోత్సాహం ఇలా ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# అల్లీపూర్ శ్రీరాజరాజేశ్వర దేవాలయం లో రుద్రాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 23జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామములో స్థానిక శ్రీరాజరాజేశ్వర దేవాలయం లో ..మాస శివరాత్రి సందర్భముగా మహాన్యాస రుద్రాభిషేకం పూజా, భజన కార్యక్రమము నిర్వహించారు. ఆషాడ మాసం ... చివరి రోజున మాస శివరాత్రిని పురస్కరించుకొని.... రుద్రునికి అభిషేకం చేయడం వలన వర్షాలు సమృద్ధి కురిసి దేశం సుభిక్షముగా ఉండాలని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి నెల మాస శివరాత్రి రోజున నిర్వహించుచున్న మహా రుద్రాభిషేకం కార్యక్రమము లో భాగంగా లోక కళ్యాణార్థం 5వ మాసం నెలవారి మహాన్యాస రుద్రాభిషేకం పూజా, భజన కార్యక్రమము అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రావణమాసం నిత్య భజన 30 రోజుల కార్యక్రమమునకు సంబంధించిన ప్లెక్సీ ని ఆవిష్కరించడం జరిగినది అని హనుమాన్ భజన మండలి అధ్యక్ష , కార్య దర్శి చిట్యాల భూమయ్య, నామని లక్ష్మీనర్సయ్య, దేవాలయం అనువంశిక అధ్యక్షులు నామని శేఖర్ తెలిపారు....ఇట్టి కార్యక్రమము దేవాలయ ప్రధాన అర్చకులు అంగడి మఠం భువనేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమము లో ఆలయ అర్చకులు గురు లింగ మఠం వినయ్, విక్రమ్, హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీనర్సయ్య, దేవాలయ అధ్యక్షులు నామని శేఖర్, భజన మండలి ఉపాధ్యక్షులు మిట్టపల్లి దామోదర్, కోశాధికారి అనుమల్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి ఉరుమడ్ల వాసు, పొలాస ప్రభాకర్, పొట్టవత్తిని నాగభూషణం, ఎల్లేశ్వరం అశోక్, వేముల



వెంకటయ్య, ఎంబారి మల్లేశం, ఎండపల్లి శేఖర్, సాగి వినోద్ రావు, సాగి వేణురావు, కొప్పుల గంగారెడ్డి, నామని గణేష్, బొజ్జ శ్రీనివాసరావు, అనుమల్ల రాజేశం, నామని ప్రసాద్, అందుర్తి శ్రీనివాస్, సిద్ధుపూజారి, మఠముల లిక్కు, తదితరులు ఫాల్గొన్నారు.



## వజిరాబాద్ మేజర్, ముల్కల్ కాలువ మేజర్ల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, జూలై 23:-( వార్త మిర్రర్) నాగార్జునసాగర్ ఎడమ కాలవ ఆయకట్టులోని వజిరాబాద్ మేజర్, ముల్కల కాలువ మేజర్ల ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు ఖరీఫ్ సాగు కోసం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు బుధవారం ఆయా మేజర్ కాల్వల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. సాగర్ ఎడమ కాల్వకు 3 రోజుల క్రితం లాంఛనంగా నీటి విడుదల చేశారు. మేజర్ కాల్వలకు నీటి విడుదల చేయలేదు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, ఎస్కే జిందా, ఎం. నర్సిరెడ్డి, నాగునాయక్, సిద్దునాయక, డి.రవితేజ, అంజిరెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్, ఎన్ఎస్పి డిఇఇ జనార్దన్, ఎఇలు బిక్షం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి

### సమన్వయంతో ఎన్నికల్లో సత్తా చాటాలి.

### జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 23:

రానున్న స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా సమన్వయంతో ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండల కేంద్రంలో మండలం ఎంపీటిసి పరిధిల వారీగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎన్నికల నగరా మ్రోగే అవకాశం ఉన్నందున గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు అంత స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని, దీంతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, కనీసం విద్యుత్ దీపాలు పెట్టలేని స్థితిలో పంచాయితీలు ఉండడం విచారకరం అన్నారు. అలాగె అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు, 420 హామీలను ఇచ్చి యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని, 18 నెల్లా పాలనలో పూర్తి స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చెయ్యలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో పల్లెల్లో పండగ వాతావరణం ఉండేదని, పారిశుద్యం, హరితహారం, హరిత రక్షణ, పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్ ల ద్వారా చెత్త తరలింపు, డంపింగ్ యార్డ్ లు ఇలా పల్లె ప్రగతికి కేసీఆర్



బాటలు వేస్తె, ప్రస్తుత ప్రభుత్వం బాతఖాని లతో కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ గత 18 నెలలుగా అండగా ఉంటూ అలుపెరుగని పోరాటం చేస్తుందని, దానిలో బీఅరెస్ శ్రేణుల సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే స్ఫూర్తితో గడప గడపకు ప్రభుత్వం వైఫల్యాలను తీసుకెళతూ గత పాలన కు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు మధ్య తేడాను ప్రజలకు క్షేత్ర స్థాయి నుండి వివరించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని, గులాబీ జెండా ఎగురావెయ్యడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీఆరెస్ బాధ్యులు, నాయకులు బర్కం మల్లేశం, తురగ శ్రీధర్ రెడ్డి, అనిల్, మహేశ్వర్ రావు, మాజీ ఏఎంసీ లు ఉదయశ్రీ, రాణి, రత్నాకర్ రావు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనారోగ్య మహిళకు ఉదయం ఫౌండేషన్ ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన తునికి జల (42) గత కొన్ని నెలలుగా షుగర్ మరియు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ టాబ్లెట్స్ తీసుకుంటుంది. భర్త రాజేశం 6 సంవత్సరాల క్రితం మరణించాడు. వీరిది నిరుపేద కుటుంబం. రేకుల షెడ్ లో ఉంటూ బీడీలు చుడుతూ జీవనం సాగిస్తోంది. అనారోగ్యం కారణంగా గత కొన్ని నెలల నుండి బీడీలు మానేసి మంచం పట్టి, హాస్పిటల్ కి వెళ్ళదామంటే డబ్బులు లేక ఉదయం ఫౌండేషన్ సంప్రదించాగా ఈ రోజు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయన్నీ అందించారు. ఈ కార్యక్రమంలో పంచతి నరేష్, బాలరాజు, రాజేందర్, రాజశేఖర్, మహమ్మద్ అస్లాం, తోట రాజేష్ లు పాల్గొన్నారు.




## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 23

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ మండలం ఇటిక్యాల, బోర్నపల్లి, చింతలూరు, వడ్డే లింగాపూర్లలో ఉపాధ్యాయులను కలిసి బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు. సీపీస్ ఉపాధ్యాయుల డిఎ బాకాయలు ప్రతి నెల చెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ లు పాల్గొన్నారు.



## మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా బోనాల పండుగ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 23 ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ లో ఆషాడ మాసం చివరి రోజు సందర్భంగా ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రోజున బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగ సందర్భంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆడి, పాడి నృత్యాలతో ఆనందించడం చేయడం జరిగింది. అదే విధంగా ఇంటి వద్ద నుండి బోనానికి సంబంధించిన అన్ని వస్తువులు తీసుకొని వచ్చి.. కాలేజీలో బోనం వండి కాలేజీ పరిసరాలలో గల పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిత, రజని, రాజేష్, శ్రీనివాస్, రాజేందర్, సంతోష్, బోధన మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేస్ లో ఒక్కరికి జైలు శిక్ష

## - ఎస్సై మాధవరెడ్డి




కల్వకుర్తి జూన్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా కల్వకుర్తి పరిధిలో బుధవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీస్ వివరాల ప్రకారం కల్వకుర్తి లో హనుమన్ నగర్ కి చెందిన నాగనులు పవన్(25) తండ్రీ గణపతి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడడం జరిగింది.రూ"100 జరిమానా మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలియజేశారు.



# బిజెపి పాలనలో అదుపులో లేని నిత్యవసర ధరలు, బస్తాలో డబ్బులు సంచిలో సరుకులు

## - సిపిఐ బంటు

మిర్యాలగూడ , జూలై 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సిపిఐ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల సరుకులు ధరలను పరిశీలిస్తున్న సిపిఐ బృందం ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలను అదుపు చేయటంలో ఘోరంగా వైఫల్యం చెందిందని వారన్నారు. ఈ రోజు బస్తాలో డబ్బులు సంచిలో సరుకులు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ తీరు ఉన్నదన్నారు. ఇవ్వాళా పేద ప్రజలు ఏమి కొనేటట్లు లేదు ఏమి తినేటట్లు లేదే అన్న చందంగా ఎవరిస్తుందన్నారు. పప్పు దినుసులు, నూనెలు ఉప్పు మొదలుకొని ఏవి కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి లేకుండా ఉన్నాయని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెరుగుతున్న ధరలను అదుపు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజన్న పల్లి రామలింగం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్, వేములపల్లి దామరచర్ల మండల కార్యదర్శి లు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్, మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నగేష్ నాగయ్య పాల్గొన్నారు.

# రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ సికింద్రాబాద్ బెంచ్ గౌరవ మెంబర్ (టెక్నికల్) గా బాధ్యతలు స్వీకరించిన జి. జాన్ ప్రసాద్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 23.... జి. జాన్ ప్రసాద్ సికింద్రాబాద్ బెంచ్ రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మెంబర్ గా (టెక్నికల్) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1986 బ్యాచ్ ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ.ఆర్.టి.ఎస్) కు చెందినవారు. ఈ నియామకానికి ముందు,జి. జాన్ ప్రసాద్ 2023 ఏప్రిల్ 06 నుండి అమరావతి బెంచ్‌లోని రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో గౌరవ మెంబర్ గా (టెక్నికల్) భాద్యతలను నిర్వహించారు. గతంలో జి. జాన్ ప్రసాద్ భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌ల ఆపరేషన్స్, వాణిజ్య విభాగాలలో అనేక ముఖ్యమైన ఎగ్జిక్యూటివ్ మరియు మేనేజిరియల్ పదవులను నిర్వహించారు. ఆయన నిర్వహించిన పదవులలో దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పి. సి. సి. ఎం) , నైరుతి రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పి.సి.ఓ.ఎం ) మరియు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజన్లలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా భాద్యతలను నిర్వహించారు. ఆయన చెన్నైలోని సదరన్ రీజియన్ కి సి.ఓ.ఎన్.సి.ఓ. ఆర్. (కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) చీఫ్ జనరల్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. జి. జాన్ ప్రసాద్ రైల్వేలలో వాణిజ్య, ఆపరేషన్ మరియు క్లెయిమ్‌ల పరిష్కారాలలో అనుభవాన్ని కలిగి ఉన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో పి.సి.సి ఎం గా వారు పనిచేసిన కాలంలో దక్షిణ మధ్య రైల్వేలో మొబైల్ యాప్ ద్వారా అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ వ్యవస్థ యొక్క డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడానికి ఆయన అపారమైన కృషి చేశారు. జి. జాన్ ప్రసాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. ఇంకా, ఆయన జర్మనీలో ఒక సంవత్సరం ఆపరేషనల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ మరియు బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో స్వల్పకాలిక మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ మాడ్యూల్‌ను పూర్తి చేశారు




# బీసీ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓయూ లో సంతకాల సేకరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 23... కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ బిల్లు ను ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డా.జంపాల రాజేష్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి 9 షెడ్యూల్ లో పెట్టాలని వారు కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు వాక్యాలు ను ఖండిస్తూ, బీసీ ప్రజల కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.డిమాండ్స్.. బీసీ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి. మహిళా రిజర్వేషన్ లలో బీసీ కోటను అమలు చేయాలి.మండల్ సిపార్సు లను వెంటనే అమలు చేయాలి. చట్ట సభల్లో, విద్య, ఉద్యోగం లలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. 50 శాతం నిధులతో బీసీ సబ్ ప్లాన్ ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలి.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బిల్లు ను అమోదించే విధంగా బాధ్యత తీసుకోవాలి అని, లేకపోతె తెలంగాణ బీసీ ల దోషి గా మిగిలిపోతారు అని వారు తెలిపారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు చేసేటప్పుడు లేని న్యాయం నిపుణుల సలహాలు, ఇప్పుడు ఎందుకు అవసరం తెలంగాణ బీసీ ప్రజలకి తెలియజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూషణ్, శేఖర్, విక్రమ్,లింగయ్య, అభి, శంకర్, మధు, గణేష్ సంతోష్, ప్రవీణ్, సురేష్, శ్రీధర్, నవీన్, కార్తీక్, చందు, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి. ఎలక్ట్రికల్. డి ఈ .శ్రీనివాసచారి



మిర్యాలగూడ ,జూలై 23:-( వార్త మిర్రర్) విద్యుత్ వినియోగదారుల ఫోరం వేదికను ఈనెల 25 వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ ప్రత్యేక కోర్టు మిర్యాలగూడ డివిజన్ ఆఫీస్ ఆవరణ నందు సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని ఎలక్ట్రికల్ డివిజనల్ డిఈ ఎం శ్రీనివాస చారి పత్రికా ప్రకటించిన ద్వారా తెలియజేశారు. సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూర్, త్రిపురారం, తిరుమలగిరి, అడవిదేవులపల్లి, దామచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ టౌన్ వన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్ టు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు హైదరాబాద్ నుండి చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ ఆఫీసర్. నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడును,. కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు తెల్ల కాగితంపై వ్రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చును ఫిర్యాదు చేయుటకు ఎటువంటి నమూనా లేదు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదు జిరాక్స్ కాపీలు కూడా అవసరం లేదు విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని కోరారు. విద్యుత్ వినియోగదారులు ఫోరంకు ఫిర్యాదు చేయవలసిన సమస్యలు:- 1, విద్యుత్తు సరఫరాలో తరచు వచ్చు అంతరాయములు,2, విద్యుత్తు ఎక్కువ తక్కువ వచ్చు సమస్యలు 3, విద్యుత్ మీటరు సమస్యలు 4, విద్యుత్ బిల్లులలో సమస్యలు 5, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం 6, యజమాన్య పేరు బదిలీ మరియు సర్వీస్ లో మార్పు 7, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ 8, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి,.. బకాయిల చెల్లింపు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు మరియు విద్యుత్ చట్టము మరియు విద్యుత్ రెగ్యులేటరీ కమిషనుదారు ఆదేశములకు లోబడి తగు విచారణ జరిగిన పిమ్మట పరిష్కరించబడును. ( విద్యుత్ చౌర్యము, విద్యుత్ ప్రమాదములు, పరిహారముల వంటి సమస్యలు ఫోరం పరిధిలోకి రావు), ఫిర్యాదు చేయవలసిన చిరునామా: కన్స్యూమర్ గ్రీవెన్సస్ రిడ్రేసల్ ఫోరం-1 టీజీ ఎస్పీడీసీఎల్,. ఇంటి నెంబర్ 8-3-167/14. టీజీఎస్పీడీసీఎల్. సిటీ స్టోర్స్ ఎదురుగా. జి.టి.ఎస్. కాలనీ ఎర్రగడ్డ, హైదరాబాద్-45.... ఫోన్ నెంబర్- 040.23431431, .23431438.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ 2 రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు..

## అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలి

## -సుర్వి రాజు గౌడ్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 23

సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని హాబిటేషన్ గ్రామాలైన గొల్లగూడెం, నాగంవారిగూడెం గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయమై వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆ సమస్యను తీర్చడం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి రెండు గ్రామాలకు బీటీ రోడ్లను వేయాలని, అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాపు లేక ఆ గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉచిత రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి కిరాయి డబ్బులు పెట్టుకొని పక్క గ్రామపంచాయతీలు సర్వేల్, కోతులాపురం గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అందులోనూ వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికోసం యుద్ధ ప్రాతిపదికన అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలనే రెండు ప్రధాన డిమాండ్లతో బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డి ఈ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, గొల్లగూడెం బూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి, ముక్కర్ల లింగస్వామి యాదవ్, సుర్వి వెంకటేష్ గౌడ్, గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి, సుర్వి నరేష్ గౌడ్, సుర్వి శేఖర్ గౌడ్, ఎలిమినేటి రాజేందర్ రెడ్డి, సామ రఘుమారెడ్డి, వంటల రవి యాదవ్, గుండు లింగస్వామి గౌడ్, సుర్వి మహేష్ గౌడ్, వంటల లింగస్వామి యాదవ్, గోధుమగడ్డ నరేందర్ రెడ్డి, నోముల జనార్దన్ రెడ్డి, అన్యాలపు లింగస్వామి, ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి, సుర్వి శేఖర్ గౌడ్, వంటల మహేష్ యాదవ్, అల్లం దేవి చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..


# పల్లె వెలుగు నైట్ హాల్ట్ బస్సుకు నిప్పు పెట్టిన గుర్తుతెలియని దుండగులు

## - ప్రయాణికుల సీట్లు, టైర్లు దగ్ధం



మిర్యాలగూడ జూలై 23:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో మిర్యాలగూడ ఆర్టీసీ డిపోకు చెందిన పల్లెవెలుగు నైట్ హాల్ట్ బస్సుకు మంగళవారం అర్ధరాత్రి అనంతరం గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. టిజి 05 జడ్ 0047 నంబర్ ఉన్న బస్సు సుమారు పాక్షికంగా కాలిపోయింది. లోపల సీట్లన్నీ, టైర్లు కాలి పోయాయి, కిటికీల అద్దాలు పగిలి పోయాయి. పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్తున్న నాగిరెడ్డి అనే రైతు బస్సులో మంటలు రావడం గమనించి స్కూలులో పడుకున్న కండక్టర్ డ్రైవర్లకు తెలిపారు. వెంటనే వారు అగ్నిమాపక కేంద్రానికి, పోలీసులకు సమాచారం అందించడంతో మిర్యాలగూడ నుండి అగ్నిమాపక వాహనం సిబ్బంది వచ్చి మంటలు ఆర్పడం జరిగింది. సంఘటన స్థలాన్ని నల్లగొండ రీజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్యలు చేరుకుని పరిశీలించారు. నల్లగొండ నుండి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించింది. ఈ సందర్భంగా డిఎం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నష్టం అంచనా వేయలేదని సుమారు 15 నుండి లక్షల రూపాయల వరకు నష్టం ఉండవచ్చని పేర్కొన్నారు. ఆర్టీసీలో అన్ని రకాల బస్సులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసినవని వాటి అంచనా నిపుణులు వేయాల్సి ఉంటుందని అన్నారు. కేసు నమోదు చేసి బస్సుకు నిప్పు పెట్టిన దుండగుల కోసం గాలిస్తున్నామని త్వరలో పట్టుకుంటామని రూరల్ సీఐ ప్రసాద్ అన్నారు.

# ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 23 దేశం కోసం పనిచేస్తాం, తగిన వేతనం సాధిస్తామని నినాదం భారతీయ మజ్దూర్ సంఘ్ సొంతమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ చౌటుప్పల్ ఖండ ప్రతినిధి చినుకని యువరాజు అన్నారు. పట్టణ పరిధిలోని లింగోజిగూడెం వంశీ రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, భారతీయ మజ్దూర్ సంఘ్ కమిటీ ఆధ్వర్యంలో 70వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను పరిశ్రమ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ పతాకాన్ని బి ఎం ఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పర్నె రాజీ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కార్మికులందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధి చినుకని యువరాజు హాజరై మాట్లాడుతు.. కార్మికులలో దేశం పట్ల అంకితభావం ఉన్నప్పుడే వారిలో దేశభక్తి నిర్మాణం అవుతుందని అన్నారు. దేశం నిలిస్తే కార్మికులు నిలుస్తారని తెలిపారు. భారతదేశంలో అన్ని కార్మిక సంఘాల కంటే అత్యధిక సభ్యత్వం కలిగిన కార్మిక సంఘ బిఎంఎస్ అని కొనియాడారు. బిఎంఎస్ కు ఏ రాజకీయ పార్టీతో సంబంధం అనుబంధం కానీ రాజకీయ లతీతంగా కార్మికుల కొరకు కార్మికుల చేత కార్మికుల నడుపుకున్న ఏకైక జాతీయ కార్మిక సంఘం బిఎంఎస్ అని తెలిపారు. బి ఎం ఎస్ కు మొదట దేశ సంక్షేమం రెండో స్థానం పరిశ్రమ సంక్షేమం తృతీయ స్థానం కార్మిక క్షేమం అని అన్నారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన నాలుగు కార్మిక చట్టాలను, మొదటి రెండు కార్మిక చట్టాలను బిఎంఎస్ స్వాగతించిందని తెలిపారు. మిగతా రెండు చట్టాలను సవరణలు చేయాలని కోరారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థల బిఎంఎస్ చదవడంలో కార్యకర్తల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి బోలమోని రాజు, కార్య అధ్యక్షులు కొండ ఐలయ్య, కార్యదర్శి ఎస్ మధు, కోశాధికారి పర్నే రాజిరెడ్డి,కురిమి వెంకటేష్, నర్ర సత్యేందర్, బొబ్బల లింగారెడ్డి కార్మికులు పాల్గొన్నారు.




# శంషాబాద్ మండల్ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 23 ... రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల్ బిజెపి అధ్యక్షుడు మల్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి కార్యశాలలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ లిరంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి నర్లగూడెం మల్లారెడ్డి బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 23 ...మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లో, మాజీ ఎంపీపీ, మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప కుమారుడు సిద్దాల దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ ఆషాడ మాసం అమ్మవారి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు స్థానిక నాయకులు సిద్దాల చిన్న బీరప్ప, సిద్దాల అంజయ్య, భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రాజ్ కుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, లక్ష్మణ్ ముదిరాజ్, విజయ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, దయానంద్,లలిత జగన్, నిర్మల, సుర్విలత, బిందు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓయూ ఇంటెలిజెన్స్ ఇన్స్పెక్టర్ రంగినేని రాజేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 23... ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్(ఇంటెలిజెన్స్ )గా పనిచేస్తున్న రంగినేని రాజేశ్వర్ రావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆదివారం ఆయన తార్నాక లో తన బైక్ పై వెళుతుండగా అకస్మాత్తుగా బైక్ స్కిడ్ అయ్యి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు గాయాలయ్యాయి. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఎప్పుడూ నవ్వుతో, అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వారి స్వభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వారు అందించిన సేవలు అపూర్వమైనవి.



## రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ అధ్వర్యంలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో బాగంగా మంగళవారం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచ మల్ల నాగేశ్వర్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,రాచమల్ల భాస్కర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, నల్ల సంజీవ్ రెడ్డి, బాల్లింగ్ యాదగిరి గౌడ్,వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, బండారు రాంచందర్ ముధిరాజ్,, రాచమల్ల రవి గౌడ్, రాచమల్ల శ్రీనివాస్ గౌడ్ , రాచమల్ల మురళి గౌడ్ ,చేగురి కిషోర్ గౌడ్,పుట్టా వినయ్ కుమార్ గౌడ్,తాండ్ర వెంకటేష్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర శంకర్ గౌడ్,తాండ్ర రమేష్ గౌడ్, తాండ్ర శ్రీనివాస్ గౌడ్, తాండ్ర సాయి గౌడ్,తాండ్ర బిక్షపతి గౌడ్, తాండ్ర మహిపాల్ గౌడ్,తాండ్ర వేణు జైరాం , యెల్లంకి శ్రీనివాస్ గౌడ్,కందికొండ శ్రీనివాస్ గౌడ్, బండారు మోహన్ ముధిరాజ్, బండారు మహేందర్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్,తిరుపతి,మానేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, దోర్నాల రవికుమార్ గౌడ్, సత్యారెడ్డి, ప్రకాష్ గౌడ్, ప్రీతం గౌడ్, బాబు గౌడ్ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఆర్ట్ పోటీలో మిర్యాలగూడ చిత్రకారుడు విజయ్ కు గోల్డెన్ బ్రష్ అవార్డు




మిర్యాలగూడ , జులై 23:-( వార్త మిర్రర్) క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అమలాపురం వారు నిర్వహించిన సింధూర్ సెల్యూట్ ఇండియన్ సోల్జర్స్ అనే అంశం లో ఆన్ లైన్ ఆల్ ఇండియా పెయింటింగ్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు ఇనుగుర్తివిజయ్ కుమార్ కు గోల్డెన్ బ్రష్ అవార్డు లభించింది. పోటీలలో దేశంలోని 15 రాష్ట్రాల నుండి 250 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొన్నారని, భారత జవాన్లను స్మరించుకుందాం- వారి త్యాగాలను ప్రతి మదిలో చిరస్థాయిగా నిలుపుకుంటూ ఆపరేషన్ సింధూర్ సందర్భంగా చిత్రకారుల తమ భావాల చిత్రాలను దేశ నలుమూలల చాటాలన్న ఉద్దేశ్యంతో పోటీ నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు అంజి ఆకొండి తెలిపారు. త్వరలో అవార్డు, మెమొంటో, బంగారు పతకం అందజేస్తారని తెలిపారు. మిర్యాలగూడ చిత్రకారుల సంఘం విజయ్ కు అభినందించింది.






## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిక్షనరీల పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 23లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో అమెరికాలో ప్రమాణం స్వీకారం చేసుకొని వచ్చినటువంటి మల్టిపుల్ జేఎల్ టి కోఆర్డినేటర్ లయన్ పి ఎం జె ఎఫ్ మదన్ మోహన్ రేపాలని లైన్స్ క్లబ్ చౌటుప్పల్ తిరందాసు జగన్ అధ్యక్షతన గురుకులం స్కూల్ లో స్వాగతం పలకడం జరిగింది. అనంతరం విద్యార్థులకు తన చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేయడం జరిగింది. డిక్షనరీ దాత కామ శెట్టి భాస్కర, అధ్యక్షుడు తిరం దాసు జగన్ కుమారుడు తిరందాస్ ఆశ్రిత రామ్ జన్మదిన సందర్భంగా అమ్మ నాన్న ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ లయన్ పీఎంజేఫ్ తీగల మోహన్ రావు ఆర్ సి పీఎంజేఫ్ చెరుపల్లి నరసింహులు, జెడ్ సి శ్రీనివాస్ చారి, చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి ప్రకాష్, అధ్యక్షుడు తిరందాసు జగన్, సెక్రటరీ భాషా, ట్రెజరర్ మంగయ్య, డిస్టిక్ లైన్స్ క్లబ్ మెంబర్స్, లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ డిస్టిక్ మెంబర్స్ మోగదాల రమేష్, ఫాస్ట్ పివస్టిలో ఆంజనేయులు, ప్రశాంత్, రైన్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సభ్యులు పాల్గొన్నారు.

## ఓపెన్ డ్రైనేజీ, మురుగునీరు నిల్వతో నీరుకలుషితం సమస్యలతో ప్రజలు సతమతం... పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలి

### కమిషనర్ శ్రీనివాస్ కు కాంగ్రెస్ నేత పొదిల వెంకన్న, ప్రజల వినతి





మిర్యాలగూడ , జులై 23:-( వార్త మిర్రర్)


మిర్యాలగూడ పట్టణంలోని 26వ వార్డు శాంతినగర్ పరిధిలో ఓపెన్ డ్రైనేజీ, మురుగునీరు నిలువ ఉండడం వల్ల బోర్ వెల్ నీరు కలుషితం తో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్న యాదవ్ కాలనీ వాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ కాలనీ పరిధిలోని జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో వర్షపు నీరు ఓపెన్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగునీరు కలిసి నిలువ ఉన్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ ప్రాంతంలో మురికికుంటగా మారి నీరు పొంగిపోతుందని, కాలనీవాసులు తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతినగర్లో పలుచోట్ల మురుగునీరు నిల్వ ఉండటం వల్ల పరిసర ప్రాంతాలలో బోర్ వెల్ లో కలుషిత నీరు చేరుతుందని కొన్ని బోర్ వెల్ లో నీరు నూరగ, రంగు మారిన విధంగా వస్తున్నాయని పేర్కొన్నారు. కలుషిత నీటిని వాడడంతో ఆరోగ్య సమస్యలు తీవ్ర మవుతున్నాయన్నారు. కాలనీలో నీటిలో చెత్త డ్రైనేజీ వాసన వల్ల దుర్వాసన విపరీతంగా వస్తుందన్నారు. దోమలు విపరీతంగా పెరిగి పిల్లలు వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే అలర్జీలు, జలుబు, జ్వరాలతో బాధపడుతున్నారని తెలిపారు. డమురుగు కాల్వలు శుభ్రం చేయలని, పారిశుద్ధ్యం పనులు మెరుగుపరచాలని, బోర్ వెల్ నీటి నమూనాలు పరీక్షించి అవసరమైతే వాటిని శుద్ధి చేయాలని వెంకన్న యాదవ్ కోరారు. దోమల నివారణ కోసం స్ప్రే చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, కాలనీ పరిధి అంతా పరిసరల పరిశుభ్రత పనులు మెరుగుపరచాలని, రోగవ్యాప్తిని నివారించాలని, సమస్యల పరిష్కారం కోసం శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం




దేవరకొండ జూలై 23 వార్త మిర్రర్ :వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోబుధవారం నాడు రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనడం జరిగిందని,మరియు ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థుల సైతం బంద్ కు మద్దతు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... ఖాళీగా ఉన్న ఎమ్ఈఓ, డీఈఓ పోస్టులు భర్తీ చేయాలని,ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలనీ, అధిక నిధులు కేటాయించాలి డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి,నిధులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేసి,అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహలకు స్వంత భవనాలు నిర్మించాలని గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మర్చి,బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్పాసులు ఇవ్వాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలిఎన్ఈపీ-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వట్టేపు శివకుమార్, నాయక్ సిద్దార్థ్, చక్కని అరవింద్, చీమటశివ,సభవత్ వినోద్,బట్టు శివ, రసమళ్ళ మహేష్,ఆర్,శ్రీకాంత్, ఆర్, మనోజ్, కొర్రగణేష్, భాను, అరవింద్, రాహుల్,ఎస్ఎఫ్ఐ తదితరులు పాల్గొన్నారు.

## భార్యభర్తలూ బీకేర్‌ఫుల్.. ఈ అలవాట్లు ఉంటే మీ రిలేషన్‌షిప్‌కు ఎండ్ కార్డే..



వివాహం తర్వాత సంబంధాన్ని కొనసాగించడం కేవలం ఒక ఆచారం కాదు.. బాధ్యత.. భార్యాభర్తల సంబంధం ప్రేమ.. అనురాగాలు, ఆప్యాయతకు మరో పేరు.. ఒకరినొకరు అర్థం చేసుకుంటే.. ఆ బంధం కలకాలం కొనసాగుతుంది.. ఇతరులకు ఆదర్శవంతంగా మారుతుంది.. కానీ అపార్థాలు, విభేదాలు, నిర్లక్ష్యం క్రమంగా సంబంధంలోకి ప్రవేశించినప్పుడు, బలమైన సంబంధాలు కూడా బలహీనపడతాయి.. చాలా సార్లు, తెలిసి తెలియకుండానే బంధం అకస్మాత్తుగా తెగిపోవచ్చు.వివాహం అనేది ప్రేమ, నమ్మకం, అవగాహన అనే పునాదిపై ఆధారపడిన సంబంధం.. కానీ కొన్నిసార్లు కొన్ని చిన్న అలవాట్లు, ప్రవర్తన ఈ సంబంధాన్ని లోపలి నుంచి విషపూరితంగా మారుస్తాయి.. అంతేకాకుండా.. మంచి రిలేషన్‌షిప్ కు ఎండ్ కార్డ్ పడేలా చేస్తాయి. ప్రారంభంలో, ఈ విషయాలు సాధారణమైనవిగా అనిపిస్తాయి.. కానీ క్రమంగా ఈ విషయాలు సంబంధంలో దూరాన్ని సృష్టించడానికి కారణమవుతాయి. భార్యాభర్తల మధ్య గొడవలు, ఎగతాళి చేయడం, ఒకరికొకరు సమయం ఇవ్వకపోవడం లేదా ఎల్లప్పుడూ ఒకరినొకరు చెడుగా మాట్లాడటం వంటి ప్రవర్తనలు సంబంధాన్ని బలహీనపరుస్తాయి. మీ సంబంధం బలంగా ఉండాలని మీరు కోరుకుంటే, కాలక్రమేణా ఈ అలవాట్లను గుర్తించి సరిదిద్దుకోవడం చాలా ముఖ్యం. ఆ అలవాట్లు ఏమిటో ఈ కథనంలో తెలుసుకోండి..ఏయే అలవాట్లు సంబంధాలను విడాకుల వరకు తీసుకెళ్తాయి.. అవేంటో తెలుసుకోండి.. కుటుంబసభ్యుల గురించి చెడుగా లేదా తప్పుగా మాట్లాడటం..చాలా సార్లు భార్యాభర్తలు తమ భాగస్వామి కుటుంబ సభ్యుల గురించి చెడుగా మాట్లాడతారు లేదా వారిలో తప్పులు కనుగొంటారు. మీరు కూడా ఇలా చేస్తుంటే జాగ్రత్తగా ఉండండి. మీ ఈ అలవాటు మీ భాగస్వామిని మీ నుండి శాశ్వతంగా దూరం చేస్తుంది. మీరు కూడా మీ సంబంధం బలంగా ఉండాలని కోరుకుంటే.. మీరు మీ భాగస్వామిని అలాగే అతని/ఆమె కుటుంబాన్ని గౌరవించడం ముఖ్యం. దీనితో పాటు, మీ సంబంధాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీరు మీ భాగస్వామిని ఎవరితోనూ పోల్చకుండా ఉండాలి.ఏదో ఒక విషయం గురించి గొడవ చేయడం..కొంతమందికి చిన్న చిన్న విషయాలను కూడా పెద్ద విషయంగా చూపించే అలవాటు ఉంటుంది. మీరు ఇలా చేస్తే, అది మీకు, మీ భాగస్వామికి మధ్య దూరాన్ని సృష్టిస్తుంది. మీరు మీ సంబంధాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటే, మీరు ఒకరి చిన్న విషయాలను మరొకరు విస్మరించడం నేర్చుకోవాలి. ఎందుకంటే చిన్న విషయాలకు వాదించడం వల్ల సంబంధం బలహీనపడవచ్చు లేదా చెడిపోవచ్చు.ఇవి కూడా చదవండిషేర్ చేసే.. అలవాటు కూడా మీ సంబంధాన్ని పాడు చేస్తుంది.మీరు మీ సంబంధానికి సంబంధించిన ప్రతిదాన్ని సోషల్ మీడియాలో ఇతరులకు పంచుకుంటుంటే జాగ్రత్తగా ఉండండి. మీ సంబంధంలో ఏదైనా విషయం గురించి ఎప్పుడైనా వాదన జరిగితే, మీ భాగస్వామితో మాట్లాడే బదులు, మీరు స్టేటస్ లేదా కథను పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయకుండా ఉండాలి. సోషల్ మీడియాలో ఇలాంటి క్షణాల్లో అప్‌డేట్‌లు ఇవ్వడం వల్ల మీ సంబంధం దెబ్బతింటుంది. సోషల్ మీడియా ద్వారా ఒకరినొకరు ఎగతాళి చేసుకోవడం లేదా వ్యాఖ్యానించడం లాంటి వాటికంటే..

## కూరగాయలు, పండ్లు ప్లాస్టిక్ బ్యాగ్స్ లో నిల్వ చేస్తున్నారా..? అయితే మీకో షాకింగ్ న్యూస్..





ప్రస్తుతం మానవ జీవితం సమస్తం ప్లాస్టిక్ మయం. ఆహారపు వస్తువులు ఇంటికి తీసుకుని రాలన్నా, ఆహార పదార్థాలు నిల్వ చేయలన్నా.. ఇలా ప్రతి దానికి ప్లాస్టిక్‌ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అవును టీ బ్యాగులు, శాండ్‌విచ్‌లు లేదా ప్యాక్ చేసిన ఆహారం ఇలా ప్రతిదానికి ప్లాస్టిక్ బ్యాగ్స్ నే ఉపయోగిస్తున్నారు. కొంతమంది ప్లాస్టిక్ కవర్స్ లో పెట్టిన కూరగాయలు వంటి వాటిని కూడా ఫ్రిజ్‌లో కూడా ఇలా నిల్వ చేస్తారు. అయితే ఇలా ప్లాస్టిక్ బ్యాగుల వాడకం ఆరోగ్యంపై ఎంత చెడు ప్రభావాన్ని చూపుతుందో మీకు తెలుసా. దీనికి సంబంధించిన ఒక పరిశోధన బయటకు వచ్చింది. దాని గురించి తెలుసుకుందాం భారతీయ ఇళ్లలో మహిళలు తరచుగా కూరగాయలు కొని వాటిని ప్లాస్టిక్ సంచులలో పెట్టి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. ఈ అలవాటు సర్వసాధారణం. అయితే ఈ అలవాటు ఎంత ప్రమాదకరమో ఎవరూ ఊహించరు. ఇటీవల ఒక అధ్యయనం ప్లాస్టిక్ సంచులలో ఉంచిన వస్తువులు ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో వెల్లడించింది.ఈ రోజుల్లో మనం చాలా ఆహార పదార్థాలను ప్లాస్టిక్ సంచులలో లేదా కంటైనర్లలో పెట్టడం సర్వసాధారణం. తరువాత వాటిని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తారు. అది బయటి నుంచి తెచ్చిన శాండ్‌విచ్ అయినా లేదా ప్యాక్ చేసిన ఆహారం అయినా.. ఇది సాధారణ అలవాటు. అయితే ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తుందో ఈ రోజు తెలుసుకుందాం?పరిశోధన ఏం చెబుతోంది? %చీూజీ% సైన్స్ ఆఫ్ ఫుడ్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం గాజు, ప్లాస్టిక్ బాటిళ్ల మూతలను పదే పదే తెరవడం, మూసివేయడం వల్ల వాటిలో ఉండే మైక్రోప్లాస్టిక్, నానోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయి. అవి మనం తాగే పానీయాలలో కరిగిపోతాయని వివరిస్తుంది.ఈ 4 కూరగాయలు ఆరోగ్యానికి మంచివే.. థైరాయిడ్ రోగులకు విషంతో సమానంఆహార పదార్థాలపై పరిశోధన చేసే సంస్థ ఫుడ్ ప్యాకేజింగ్ ఫోరం సైంటిఫిక్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఈ విషయంపై స్పందిస్తూ. బాటిల్ తెరవడానికి చేసే ప్రతి ప్రయత్నంతో మైక్రోప్లాస్టిక్‌ల సంఖ్య పెరుగుతుందని పరిశోధనలో తేలింది. అంటే బాటిల్ తెరిచిన ప్రతిసారీ, మైక్రో, నానోప్లాస్టిక్‌లు విడుదలవుతాయి. అధ్యయనం ప్రకారం ఇప్పటివరకు బీర్, క్యాన్డ్ ఫిష్, రైస్, మినరల్ వాటర్, టీ బ్యాగులు, టేబుల్ సాల్ట్, టేక్‌అవే ఫుడ్ , సాఫ్ట్ డ్రింక్స్ వంటి ఆహారాలు , పానీయాలలో సూక్ష్మ, నానోప్లాస్టిక్ కణాలు కనుగొనబడ్డాయి.మైక్రోప్లాస్టిక్స్ అంటే ఏమిటి? మైక్రోప్లాస్టిక్‌లు అంటే ఇవి చిన్న ప్లాస్టిక్ కణాలు. అవి కనిపించవు. అవి ప్లాస్టిక్ విచ్ఛిన్నం ద్వారా ఏర్పడతాయి. కొన్నిసార్లు వాటి పరిమాణం కొంచెం పెద్దదిగా ఉండవచ్చు. శాస్త్రవేత్తల ప్రకారం వీటిని ప్రతి ప్లాస్టిక్ వస్తువులోనూ కనుగొంటారు. ఇప్పుడు అవి మన ఆహార పదార్థాలకు కూడా చేరుకున్నాయని ఇటీవలి పరిశోధనలో కూడా ఇది వెల్లడైంది. ఈ మైక్రోప్లాస్టిక్‌లు ఇప్పుడు ఆహారాన్ని ఎలా కలుషితం చేస్తున్నాయో స్పష్టంగా వివరిస్తుంది. ఇవి ఆరోగ్యంపై కూడా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి.ప్లాస్టిక్ సంచులలో ఆహారాన్ని నిల్వ చేయడం ఎంత ప్రమాదకరం? ప్రస్తుతం ప్లాస్టిక్ ని ప్రతిదానిలోనూ వాడుతున్నారు. అది ఆహారం, పానీయం లేదా పాత్రలు కావచ్చు. అటువంటి పరిస్థితిలో మైక్రోప్లాస్టిక్‌లు మన ఆహారం, పానీయం, వంటగదిలో వేగంగా కలిసిపోతున్నాయి. ఇది మన ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తున్నాయి. ఈ కణాలు చాలా చిన్నవిగా ఉండటం వలన అవి ఒక వ్యక్తి కణజాలాలలో కలిసిపోతాయి. రక్తం ద్వారా శరీరమంతా వ్యాప్తి చెందుతాయి. ప్యాక్ చేసిన ఆహారాన్ని పరిశోధించగా 96% వరకు మైక్రోప్లాస్టిక్‌లు కనుగొనబడ్డాయని పరిశోధన పేర్కొంది.శరీరంపై మైక్రోప్లాస్టిక్స్ చెడు ప్రభావం ఇటీవలి పరిశోధనలో మైక్రోప్లాస్టిక్‌లు ఇప్పుడు ప్రజల రక్తం, ఊపిరితిత్తులు, మెదడుల్లో కూడా వ్యాపిస్తున్నాయని తేలింది. 80% మంది రక్తంలో మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నాయని ఒక అధ్యయనం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు చాలా మంది దీని బారిన పడుతున్నారు.